

# గినియాపిగ్స్

శాఖమూరి శ్రీనివాస్

**రాత్రి పదకొండు గంటలు. ఈజీ ఛైర్‌లో కూర్చొని ఎన్ని సిగరెట్‌లు తగలేసినా సమస్యను ఎలా పరిష్కరించాలో తెలీడం లేదు సందీప్‌కు. బయట శరదృతువు వెన్నెల వెండిని కరిగించి కుమ్మరిస్తోంది. వాతావరణం ఎంతో ప్రశాంతంగా ఉన్నా, మనసులో అలజడి కెరటాలు ఉవ్వెత్తున లేస్తున్నాయి. ఏదో అపరాధ భావన! కాసేపు గదిలో పచార్లు చేశాడు. టివిలో ఛానల్స్ అన్నీ మార్చాడు. ఏవీ తనను డైవర్ట్ చేయలేకపోయాయి.**

మళ్లీ ఛైర్‌లో కూర్చున్నాడు. అప్రయత్నంగానే అన్నీ గుర్తుకువస్తున్నాయి.

***

రెండు నెలల క్రిందట...

ఉదయం పదిగంటలయింది. సందీప్ హాస్పిటల్‌కొచ్చి ఓ పావుగంటయింది. ఓ.పి. సెక్షన్ ఇంకా స్టార్ట్ కాలేదు. కాంపౌండర్, నర్సులు ఇన్ పేషెంట్ల పరిస్థితిని ఓసారి చెప్పివెళ్ళారు. అంత 'సీరియస్' కేసులు ఏవీ లేకపోవడంతో న్యూస్‌పేపర్ చదవడంలో నిమగ్నమయ్యాడు సందీప్.

ఓ.పి. చెకప్ మొదలయింది. ఓ నలుగురు పేషెంట్లను చూశాక వచ్చారు వాళ్లిద్దరూ! ఆమె వీరమ్మ, అతను కోటయ్య. దగ్గర్లోని ఓ పల్లెటూరివాళ్లు. ఆమె కడుపును చేత్తో పట్టుకుని ఉంది. ఆ స్థితిలో ఆమెను చూడగానే చెప్పొచ్చు, కడుపును మెలిపెడుతోన్న బాధ ఏదో నరనరాల్ని పిండేస్తోందని. వయసు ఇరవైలోపే ఉన్నా సరైన తిండి లేక, చిరుగుల ముతక బట్టలతో మధ్య వయస్కురాలిలా కనిపిస్తోంది. కోటయ్యా అంతే.. పొలం నుంచి సరాసరి ఆసుపత్రికొచ్చినట్లు బనియన్‌పైన కండువా, అడ్డపంచ, కాళ్లను కప్పేసిన మట్టిలేపనాలు.

విషయం అడిగాడు సందీప్. వీరమ్మను స్టూల్‌పై కూర్చోబెట్టి, తాను నిల్చునే చెప్పసాగాడు కోటయ్య. ఆమెకు ఓ రెండు నెలల క్రిందట ఈ ఆసుపత్రిలోనే కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేశారు. అయితే అప్పటికి సందీప్ ఇంకా ఆసుపత్రిలో జాయిన్ కాలేదు. ఆపరేషన్‌ను గతంలో ఉన్న డాక్టర్ చేశాడు. జాగ్రత్తగా ఉండమని, మంచి ఆహారం తీసుకోవాలని బలం మందులు, సూదులు, మాత్రలు.. ఎన్నో రాసిచ్చాడు. ఒక్కటీ ఆ ఆసుపత్రిలో దొరికేది కాదు!

ప్రోత్సాహక బహుమతిగా ప్రభుత్వం వాళ్లిచ్చిన కొద్ది డబ్బుల్తోనే వచ్చినన్ని మందుల్ని బయట షాపులో కొనుక్కుని ఊరికెళ్లారు.

ఓ వారంరోజులు బాగానే గడిచాయి. ఆ తర్వాతే వీరమ్మ కడుపులో సన్నగా నొప్పి మొదలయింది. పట్టణానికొస్తే ఖర్చువుతుందని ఊర్లోని ఆర్.ఎం.పి వద్దే మందులు తీసుకుంది. ఆ మందులు వేసుకున్నప్పుడు నొప్పి తగ్గేది. మళ్లీ రెండు రోజులకల్లా నొప్పి ప్రారంభం!

తడవ తడవకు నొప్పి స్థాయి పెరగడమేగాని తగ్గే సూచనలు కనబడడం లేదు. పరిస్థితి గమనించిన ఆర్.ఎం.పి. ఇక వైద్యం చేయడం తనవల్ల కాదని గ్రహించాడు. ఆ విషయాన్నే కోటయ్యకు చెప్పాడు. తక్షణమే పెద్దాసుపత్రిలో చూపమన్నాడు.

'తగ్గకపోతుందా.. దేవుడు సల్లంగ సూడకపోతాడు' అన్న ధైర్యం తోనే కోటయ్య కాలం నెట్టుకొస్తున్నాడు. మనసులో అప్పుడప్పుడూ.. పెద్ద ఆసుపత్రికి తీసుకెళ్లి వీరమ్మ జబ్బును సంపూర్తిగా నయం చేయించాలని అనుకున్నా, చిల్లిగవ్వ లేని చేతులు పగటికలలను వెక్కిరించి నవ్వుతూ ఉంటాయి.

ఓరోజు చేలో నీళ్లు కడుతోన్న కోటయ్య దగ్గరకు గ్రామస్తుడొకరు పరుగు పరుగున వచ్చి, వీరమ్మ లుంగలు చుట్టుకుపోతుందని చెప్పడంతో ఎక్కడి పనులు అక్కడే వదిలేశాడు. పరుగు పరుగున ఇంటికి వెళ్లి, గూట్లో దాచిన కాసింత డబ్బును బొడ్లో దోపుకుని వీరమ్మను ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చాడు.

కోటయ్య మాటల్ని శ్రద్ధగా విన్నాడు సందీప్. పరిస్థితి చూచాయగా అర్థమయింది. ఆపరేషన్ చేసినపుడు ఇన్‌ఫెక్షన్ ఏర్పడి ఉంటుందని భావించాడు. బట్, కన్‌ఫర్మ్ చేసుకోవాలిగా.. అందులోనూ తనకు ఎక్స్‌పీరియన్స్ తక్కువ. కాంపౌండర్‌ను పిలిచి రేడియాలజిస్ట్‌ను రమ్మని చెప్పమన్నాడు. రేడియాలజిస్ట్ ముకుందం వచ్చాడు.

"ముకుందం గారూ.. ఈమెకు ఫామిలీ ప్లానింగ్ ఆపరేషనప్పుడు ఇన్‌ఫెక్షన్

వచ్చినట్లుంది. పెయిన్ కిల్లర్స్ వల్ల కాసేపే నొప్పి తగ్గుతోంది. మళ్లీ వస్తోంది. హౌటు రెక్టిఫై దట్? ఎక్స్-రేతో ఏమైనా తెలుస్తుందా? ఈజ్ దేర్ ఎనీ సొల్యూషన్?'' సందీప్ మాటలకు ముకుందానికి విరగబడి నవ్వాలనిపించింది.

ఎన్నో సంవత్సరాల అనుభవం ఉన్న ముకుందానికి, సందీప్ మరుగుజ్జులా కనిపించాడు. ఎక్స్-రేతో ఏమేం కనిపెట్టొచ్చో తెలియని వ్యక్తి డాక్టర్‌గా తనపై అధికారం చెలాయిస్తున్నందుకు తనపై తనకే సిగ్గేసింది.

పైకి మాత్రం ముఖంలో ఏ భావాల్నీ ప్రతిబింబించనీయకుండా, ''నో సర్.. అది అంత యూజ్‌ఫుల్ కాదు. ఈమధ్యే మనకు డి.ఎం. అండ్ హెచ్.ఒ. గారు ఎండోస్కోపీ యూనిట్‌ను పంపారు. మన స్టాఫ్ నర్స్ నిర్మల యూనిట్ వాడకంలో ట్రైనప్ కూడా అయింది. అదయితే ప్రాబ్లమ్ ఎక్కడుందో కరెక్ట్‌గా ఐడెంటిఫై చేయొచ్చు.''

''అయితే నిర్మలను పిలవండి.''

''అలాగే సార్...'' అంటూ బయటికి వెళ్లాడు ముకుందం. కాసేపటి తర్వాత నర్స్ నిర్మల వచ్చింది. వీరమ్మ కేస్ గురించి చెప్పి,

''ఎండోస్కోపీ ద్వారా ఇన్‌ఫెక్షన్ ఏరియాను లొకేట్ చేయాలి. క్విక్, త్వరగా అరేంజ్ చేయ్.'' ఆర్డరేశాడు సందీప్.

ఖాళీ బెడ్‌ను చూపి కాసేపు విశ్రాంతి తీసుకోమన్నారు వీరమ్మను. ప్రాణాలు ఉగ్గబట్టుకుంటూనే ముడుచుకు పడుకుంది. ఎండోస్కోపీ ఎరేంజ్‌మెంట్స్ పూర్తయ్యాక వీరమ్మను పిలిచింది నర్స్. నిర్మలకు కూడా ఎండోస్కోపీ కొత్తే! ఎంత ట్రైనింగ్ తీసుకున్నా అదంతా ఏదో తూతూ మంత్రంగా 'ఓవర్ హెడ్ ప్రొజెక్టర్ డిస్‌ప్లే' మాత్రమే! ప్రాక్టికల్‌గా ట్రైనింగ్‌లో ఏమీ చూపలేదు. ఏమీ చేయించలేదు. 'డాక్టర్‌గారికి తెలుసులే..' అన్న ధైర్యంతోనే ఉంది నిర్మల.

కెమెరా ఉన్న పైప్‌ను నోటిద్వారా పంపి చాలాసేపు పరిశీలించారు. సందీప్‌కు ఏమీ అర్థంకావడం లేదు. ''నిర్మలా..జాగ్రత్తగా చూడు.. ఇన్‌ఫెక్షన్ ఎక్కడుందో...'' సందీప్ మాటలకు స్పందించాల్సిన పరిస్థితి నిర్మలది.

''సార్... ఇక్కడ చూడండి.. పేగు వాచినట్లుంది. మిగతా భాగాలకు దీనికి చాలా తేడా ఉంది.'' అంటూ వేలితో మానిటర్ పై చూపింది.

జాగ్రత్తగా చూశాడు సందీప్. ప్రేవుల్లోని ఆ ప్రాంతం ఎందుకో అబ్‌నార్మల్‌గా కనిపించింది. బహుశా పెయిన్‌కు కారణం అదేనని ఊహించాడు. చాలాసేపు పైప్‌ను పైకి, క్రిందకు కదుపుతూ...మొదట అనుమానించిన ప్రాంతాన్నే ఇన్‌ఫెక్షన్ ఏరియాగా డిసైడ్ చేసుకున్నాడు.

టెస్ట్ కంప్లీట్ చేశాక కోటయ్యను పిలిచాడు.

''నీ పేరు?''

''కోటయ్యసార్...''

''కోటయ్యా... ఆమెకు పేగుల్లో పుండు తయారైంది. ఇప్పటికి మందులిస్తాను. ఓ ఇరవై రోజుల్లో తగ్గకుంటే మాత్రం ఆపరేషన్ చేసి చెడిపోయిన భాగాన్ని తీసెయ్యాల్సి ఉంటుంది.''

''సరే సార్..'' అని తల ఊపినా..'మందులకే తగ్గాలి దేవుడా' అని ఎన్ని వేలసార్లు మొక్కుకున్నాడో కోటయ్యా! ఆపరేషన్ దాకా వస్తే అంతా ఇబ్బందే... ఒళ్లు, ఇల్లు.. అన్నీ గుల్లకావాల్సిందే.. ఏలిననాటి శని వెంటబడితే ఆపరేషన్ తప్పదని గట్టిగా నమ్మాడు.

జ్వరం, తలనొప్పి లాంటి చిన్న బాధల రోగులే హాస్పిటల్‌కు రావాలని గట్టిగా కోరుకుంటాడు సందీప్. కాస్త ఇబ్బంది కలిగించే కేసులు మనసును చికాకుపరుస్తున్నాయి. ఎం.బి.బి.యస్. చదివిన వ్యక్తి నేపథ్యముంది. కామన్ ఎంట్రన్స్‌లో తక్కువ మార్కులు పొందినా, కాసుల కాంపిటీషన్ లో ముందుండి... పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తోన్న ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో సందీప్ లాంటివాళ్లు అతి సులువుగా ప్రవేశాన్ని పొందుతున్నారు. రోగాన్ని గుర్తుపట్టే జ్ఞానం లేకపోయినా లోకజ్ఞానానికేం కొదువ ఉండదు.

తన నోటిలోంచి అప్రయత్నంగా ఆపరేషన్ చేయాలన్న మాట ఎందుకు వచ్చిందా...అని తెగ మథనపడిపోయాడు. వీరమ్మ జబ్బు ఇంతటితో నయమవ్వాలని సందీప్ కూడా దేవుణ్ణి తెగ వేడుకున్నాడు. ఆయన విన్నపాల్ని దేవుడు పెడచెవిన పెట్టినట్లుంది!

పదిరోజులకే కోటయ్య భార్యను తీసుకువచ్చాడు. ఇంతకుముందు కంటే ఆమె పరిస్థితి బాగా క్షీణించినట్లు కనబడుతోంది. నీరసంలో అడుగుతీసి అడుగు వేయలేకపోతోంది. కోటయ్య మొహంలో జీవం లేదు.

''సార్... మందులు పనిచేసేట్టు లేవు. ఏదో ఒకటి మీరే సేయండి.'' చేతులు జోడించి దీనంగా అడిగాడు.

'కేసేంటి ఇలా అడ్డం తిరిగింది.' పరిస్థితి అర్థం కాలేదు సందీప్‌కు. ఆపరేషన్ చేయాలంటే అనుభవం కూడా లేదు. కార్పొరేట్ హాస్పిటల్ అయితే, మా వల్ల కాదంటూ గెంటేయొచ్చు. గవర్నమెంట్ హాస్పిటల్‌లో






# అరనవ్వు

సెక్సీశిల్ప రోజురోజుకి మోజు పెరిగేంత అందాలతో కన్పిస్తోంది. 'ఏంటింటోందిరా బాబూ' అని తెగ ఇద యిపోతున్న మగాళ్లు ఎక్కువైపోతున్నా రట. వారి వరసలో వెళ్లిపోయిన బాయ్ ఫ్రెండ్స్ వచ్చి చేరుతున్నారు. అసలిన్నేసి అందాలు ఆరబోయడానికి ఈ వెన్నెల బొమ్మ తీసుకుంటున్న బ్యూటీ కేర్ ఏంటి చెప్మా అంటే.. ఏమీ లేదు. ఆ మధ్య సమాజసేవ చేసింది. ఎయిడ్స్ వ్యాధి సోకకుండా ప్రజలలో ఒక అవగా హనను కలిగించేందుకు బిబిసి వారు నిర్మించిన ఒక డాక్యుమెంటరీని పూర్తిచే సింది. అదీ కాకుండా మూగ జంతువు లను ప్రేమించండంటూ ఈ మధ్య తన ఐదురకాల పెంపుడు జంతువులను వొళ్లో పెట్టుకుని ఫోటోలు దిగింది. ఇదంతా సరే....తన కాబోయే వాడు ఎవరనేది మాత్రం చెప్పటం లేదు. అయితే శిల్పాశెట్టికి అలాంటిలాంటి వాడు నచ్చడు. వెనకాముందూ మూట లుండాలి' అంటూ ఇండస్ట్రీ చెవులు కొరుక్కొంటోంది. అందుకు మీ జవాబే మిటని అడిగితే – అమ్మాయి అరనవ్వు నవ్వు రువ్వుతుంది... అందంగా.

ఆపరేషన్ చేయకుంటే విషయం మీడియాకు తెలిస్తే.. అమ్మో ఇంకేమైనా వుందా! భూతద్దంలో చూపుతుంది. ఏం చేయాలి?

చాలాసేపు ఆలోచించిన సందీప్ తన ఇబ్బందిని బలవంతంగా ఆపుకుంటూ, ''కోటయ్యా.. ఈరోజు ఆసుపత్రిలోనే ఉండు. ఆమెను పరీక్షించి ఆపరేషన్ అవసరమో, కాదో రేపు చెబుతాను.'' అన్నాడు. రేపటి లోపు సమస్యను ఏదో ఒక పరిష్కారం చూడగలనన్న ధైర్యం కళ్లలో కనబడుతోంది.

తలాడించడం తప్ప కోటయ్య ఏం చేయగలడు. కనపడని దేవుణ్ణి మరోమారు తలుచుకుని కన్నీళ్లను కడుపులోనే దాచుకున్నాడు.

ఆ రోజురాత్రి హైదరాబాద్‌లోని తన ఇంటికి ఫోన్ చేశాడు సందీప్. డాడీకోసం! సందీప్ తండ్రి బడా కాంట్రాక్టర్. తిమ్మిని బమ్మిని చేసి అనుకున్నది సాధించ డంలో ఘటికుడు. సమయానికి ఇంట్లోనే ఉన్నాడు.

''హాయ్ డాడీ...హౌ ఆర్యూ?''

''ఫైన్ సందీప్..నీవెలా ఉన్నావు?''

''ఐయామ్ ఆల్‌రైట్...బట్, ప్రొఫెషన్‌లో చిన్నచిన్న ప్రాబ్లమ్స్ వస్తున్నాయి.''

''ఏంటవి? పొలిటికల్ ప్రాబ్లమ్స్ అయితే చెప్పు. ఫైవ్ మినిట్స్‌లో సాల్వ్ చేస్తాను.''

''నో డాడీ. పొలిటికల్ కాదు. స్టడీ పీరియడ్‌లో తెలి యని ఇబ్బందులు వస్తున్నాయి. కేసుల్ని ఐడింటిఫై చేయడం, సాల్వ్ చేయడంలో సందిగ్ధం. స్టడీ టైంలో ఎప్పుడూ ఒక్క ఆపరేషనన్నా చేయకపోవడంతో, అదంటేనే గుండెలో దడగా ఉంది.''

''ఇంతకీ ఏం జరిగింది?''

తండ్రి ప్రశ్నకు జవాబుగా వీరమ్మ కేసు మొత్తం చెప్పాడు.

''ఆపరేషన్ చేస్తేనేకాని ఆమె బ్రతికేలా లేదు. దిసీజ్ మై ఫస్ట్ ఆపరేషన్.. ఫెయిల్ అయితే?'' మాటల నిండా అనుమానం, భయం కలగలిసి ఉన్నాయి.

''రేయ్ సందీప్... ఇంత సెంటిమెంటల్‌గా ఫీలవు తున్నావేంటి? చదువుకునేటపుడు నేర్చుకోలేదు. ఇప్పుడు నేర్చుకుంటావు. వై ఆర్యూ, వర్రీ! ధైర్యంగా ఆపరేషన్ చేసెయ్... నిన్ను కార్పొరేట్ హాస్పిటల్‌లో చేర్చకుండా గవర్నమెంట్ ఆసుపత్రివైపు నెట్టింది ఎందుకో తెలుసా! ఎక్స్‌పీరియన్స్ కోసమే. అయినా ఒక్క ప్రాణమైనా తీయనిది డాక్టర్‌వి కాలేవు. నువ్వు ఏం ఆలోచించకు. హాస్పిటల్‌లోని మిగతా స్టాఫ్ హెల్ప్ తీసుకుని నీ ప్రయత్నం నువ్వు చేయి. సక్సెస్, ఫెయిల్.. ఏదైనా అనుభవమొస్తుంది.

తండ్రి ఉద్బోధ సందీప్‌లో ఆత్మవిశ్వాసాన్ని నింపింది. అయినా ఇప్పుడు ధైర్యం చేయకుండా, రేపు కార్పొరేట్ హాస్పిటల్‌లో అన్నింటికీ తడబడితే తన కెరీరే నాశనమవుతుంది. ఎస్ దిసీజ్ ద రైట్ టైమ్ టు గెట్ ఎక్స్‌పీరియన్స్..

ప్రశాంతంగా నిద్రపోయాడు.

మరుసటిరోజు ఉదయం. క్వార్టర్స్ నుంచి హాస్పి టల్‌కొచ్చాడు సందీప్. వరండాలోనే నమస్కారంతో ఎదురయ్యాడు కోటయ్య. అతను రాత్రంతా నిద్రపో నట్లే ఉంది. కళ్లు పీక్కుపోయి, నీరసంగా తల వేళ్లాడేసు కుని ఉన్నాడు.

''రాత్రి ఏమైనా ఇబ్బంది పెట్టిందా?'' తని చ్చిన పెయిన్‌కిల్లర్స్, మత్తుమందులు వీర మ్మకు తాత్కాలిక ఉపశాంతి కలిగించి ఉంటా యని తెలిసినా ప్రశ్నించాడు సందీప్.

''ఏంలేదు సార్. రాత్రంతా బాగా నిద్రపో యింది. ఇప్పుడే లేసి, మొకం పుల్లతో తోమాక రెండు ఇడ్డీలు తెచ్చిచ్చాను. పరీచ్ఛ సేయడా నికి పిలుసుకొచ్చేదా సార్.''

కోటయ్య మాటలను మధ్యలోనే ఆపుతూ, ''ఓ పావుగంట ఆగు. నేను పిలిపించినపుడు వద్దు గాని.'' అని తన రూమ్‌లోకి వెళ్లిపో యారు.

వీరమ్మ కాక ఇన్‌పేషెంట్లు ఓ నలుగురైదు గురు మాత్రమే. అవుట్ పేషెంట్లు ఇంకా ఎవరూ రాలేదు.

ఓ అర్ధగంట తర్వాత కాంపౌండర్ వెళ్లి వీరమ్మ, కోటయ్యలను పిలుచుకు వచ్చాడు. ఆమె నార్మల్ హెల్త్ అంటే.. హార్ట్ బీట్, బి.పి, షుగర్, బ్లడ్ కౌంట్..లాంటివన్నీ పరీక్షించాక వీరమ్మను బయట కూర్చోమని చెప్పి, ''కో టయ్యా... ఆపరేషన్ చెయ్యకుంటే కడుపు నొప్పి పూర్తిగా తగ్గదు. ఓ గంటకల్లా ఆపరేషన్ పూర్తి అవుతుంది. భయపడాల్సిన పనేంలేదు... ఏం చేద్దాం చెప్పు.'' మెల్లగా చెప్పాడు సందీప్.

కడుపునొప్పితో భార్యపడే బాధ కంటే ఆప రేషన్ వల్ల కలిగే బాధ అత్యల్పం అని భావించి నట్లున్నాడు కోటయ్య. మారుమాట్లాడక 'సరే' నన్నాడు.

వెంటనే స్టాఫ్ నంతా పిలిచాడు సందీప్. తనకిది మొదటి ఆపరేషన్ అనే విషయాన్ని కప్పిపుచ్చుకునే హావభావాలను ప్రదర్శిస్తూ...''ఆపరే షన్ థియేటర్‌లో ఎక్విప్‌మెంట్ కరెక్ట్‌గానే ఉందికదా.. అంతా రెడీ చేయండి. ముకుందం గారూ.. దగ్గరుండి అన్నీ ఏర్పాట్లూ చేయించండి. ఓ అర్ధగంటలో ఆపరే షన్ చేద్దాం.'' ముకుందం వైపు ప్రత్యేకంగా చూస్తూ చెప్పాడు. ముకుందం సీనియర్ కాబట్టి ఆపరేషన్ టైంలో హెల్ప్‌ఫుల్‌గా ఉంటాడని సందీప్ నమ్మకం. ముకుందం రేడియాలజిస్ట్ మాత్రమే..! ఒకటి రెండు ఆపరేషన్లను చూసిన అనుభవం మాత్రమే ఆయన సొంతం.

ఏర్పాట్లు పూర్తయ్యాయి. సిస్టర్ నిర్మల వీరమ్మకు మళ్లీ ఓసారి సాడోస్కోప్‌లో టెస్ట్ చేసింది. వాచిన పేగును స్పష్టంగా చూశారు. ఇన్‌ఫెక్షన్ సోకిన ఏరియా ఎక్కడుందో తన పరిజ్ఞానం లో ఓ అంచనాకు వచ్చాడు సందీప్. టెస్ట్ పూర్తయ్యాక చాలా ఆపరేషన్ అనుభవమున్న కాంపౌండర్ ఓంకారంతో అనస్థీషియా ఇప్పించాడు. ఒళ్లంతా మత్తు ఆక్రమించి మెల్లగా మగ తలోకి జారుకుంది వీరమ్మ. పొట్టపై కత్తినుంచగానే సందీప్ చేతులు వణకసాగాయి. అయితే గ్లోవ్స్ సర్దు కుంటునట్లు తన భయాన్ని కప్పిపుచ్చుతూ నిండా గాలి పీల్చుకుని ఆపరేషన్ మొదలుపెట్టాడు.

పొట్టను ఓపెన్ చేశాక ప్రేగుల్ని చాలా జాగ్రత్తగా పరిశీలించాడు. చిన్న ప్రేవుల్లో ఓచోట ఉబ్బి ఎర్రగా ఉంది. ఇన్‌ఫెక్షన్ సోకిన భాగం అదేనని అందరూ కన్ ఫర్మ్ అయ్యారు. అక్కడ ముక్కను కట్‌చేసి, ప్రేగు రెండు అంచుల్ని కలిపి కట్టేశాడు సందీప్. అంగుళం

పొడవున్న ఆ ప్రేగు ముక్కను బౌల్‌లో వేశాడు. పొట్టలో ఏమైనా పరికరాలు మరిచిపోతానేమోనని జాగ్రత్తగా వెదికి పొట్టను కుట్టేశాడు.

సందీప్, ముకుందం తప్ప మిగిలిన స్టాఫంతా కూల్‌గానే ఉన్నారు. సందీప్ అంతరంగంలోని భయాన్ని, అనుభవసారాన్ని గ్రహించిన ముకుందం మాత్రం ఆపరేషన్ సక్సెస్ కావాలని గట్టిగా కోరుకున్నాడు. సందీప్ పరిస్థితి సరేసరి. చివరికుట్టు వేసిన తర్వాతే అతని టెన్షన్ బెలూన్ లోని గాలిలా పారిపోయింది.

సంతోషంగా థియేటర్‌లోంచి వస్తోన్న డాక్టర్‌ను, స్టాఫ్‌ను చూసి మనసు దిటవుపరచుకున్నాడు కోటయ్య. తనకు మంచే జరిగి ఉంటుందని నమ్మాడు.

ఎదురుగా వెళ్లి చేతులు కట్టుకుని నిలబడ్డాడు కోటయ్య.

''ఇక నీ భార్యను కడుపునొప్పి బాధపెట్టదు. ఓ పది రోజులు ఆసుపత్రిలోనే ఉంచి తీసుకెళ్లు.'' అని అతని భుజం తట్టి తన రూమ్‌లో కెళ్లాడు సందీప్.

ఆ రోజే తన ఊరివాళ్లతో చెప్పి పంపి తన తల్లిని ఆసుపత్రికి పిలిపించుకున్నాడు కోటయ్య. పొలం పనులు ఉండడంతో తల్లిని ఆసుపత్రిలోనే ఉంచి తన ఊరెళ్లాడు. రెండు రోజులకోసారి వచ్చి భార్యను చూసి పోసాగాడు. పదిరోజులు గడిచాక వీరమ్మను తీసుకెళ్లాడు.

సందీప్‌కు ఎంతో సంతోషంగా ఉంది. ఒకరి బాధను తగ్గించినందుకు కాదు.. తనకు అనుభవం వచ్చి ఆత్మవిశ్వాసం పెరిగినందుకు. సందీప్ తండ్రి కూడా సంతోషించాడు. కొడుకు కెరీర్ సరిగానే ముందుకు సాగుతోందని.

ఆ సంతోషమంతా ఆవిరి అయ్యేటట్టు ఆరోజు ఉదయం కోటయ్య వీరమ్మను తీసుకుని మళ్లీ వచ్చాడు. వీరమ్మను చూస్తే అస్థిపంజరానికి చీర, రవిక తొడిగినట్లు ఉంది. మళ్లీ అదే సమస్య! ఒక్క ముద్ద ఆహారం కూడా మింగలేకపోతోంది. తిన్నా వెంటనే వాంతవుతోంది.

సందీప్‌కు ఏం జరిగిందో అర్థం కాలేదు. కానీ, ఒకటి మాత్రం బాగా అర్థమయింది. తన ఆపరేషన్ ఫెయిలని! ఏవో కొన్ని మందులు మింగించి, సెలైన్ పెట్టి సమస్యను మరుసటిరోజుకు వాయిదా వేశాడు.

***

అర్ధరాత్రి దాటుతోన్నా జ్ఞాపకాల తేనెటీగలు వదిలేలా లేవు. తండ్రి సలహా తీసుకోక తప్పదనుకున్నాడు. తండ్రి ఇచ్చే ధైర్యమే వేరు! ఫోన్ డయల్ చేశాడు. మంచి నిద్రలో ఉన్నాడేమో బద్ధకంగానే ఫోన్ తీశాడు సందీప్ తండ్రి.

కొడుకు చెప్పిందంతా విన్నాక కూడా ఆయనలో మార్పేమీ లేదు. చాలా తేలికగా తీసుకుంటూ ''రేయ్ సందీప్...ఫూలిష్‌గా బిహేవ్ చేయకు. ఇంత చిన్న ప్రాబ్లమ్‌కు ఎందుకలా వర్రీ అవుతావు. రేపు ఉదయం వాళ్లకు ఏవో నాలుగు మాత్రలు ఇచ్చి పంపు. చేయగలిగిందంతా చేశానని చెప్పు.'' సందీప్ నుంచి రెస్పాన్స్ రాకపోవడంతో మధ్యలో ఆపి, ''వింటున్నావా?'' అని అడిగాడు.

''ఊ''

మల్టీ నేషనల్ ఫార్మా కంపెనీలు తమ కొత్త మందులు ఎలా పనిచేస్తాయో తెలుసుకోడానికి 'గినియా పిగ్స్'ను టార్గెట్‌గా తీసుకుంటాయి. టెస్టింగ్ రిజల్ట్స్‌ను బట్టి మార్కెట్‌లోకి రిలీజ్ చేస్తాయి. పేషెంట్‌ను కూడా 'టెస్టింగ్ ఆబ్జెక్ట్' అనుకో. నో ప్రాబ్లమ్. నీచేతనైనంత చేశావు. మందులతో కొంత కాలమైనా ఆమె జీవితాన్ని పొడిగించావు కదా! ఈ పాజిటివ్ ఆస్పెక్ట్ నే మనసులో నింపుకో. డోన్ట్ వర్రీ.. నేను చెప్పినట్లు చేయి. చిన్న చిన్న ప్రాబ్లమ్స్‌ను నువ్వే సాల్వ్ చేసుకోవాలి. ఇంకా నువ్వు చిన్న పిల్లాడివి కాదు కదా...''

తండ్రి మాటలు చెవిలో మళ్లీ మళ్లీ ప్రతిధ్వనిస్తుండగానే ఈజీ ఛైర్‌లోనే నిద్రలోకి జారుకున్నాడు సందీప్.

***

ఉదయం ఏడుగంటలకు.. నైట్ డ్యూటీలో ఉన్న నర్స్ కాలింగ్ బెల్ కొట్టేదాకా సందీప్‌కు మెలకువ రాలేదు. బెల్ శబ్దానికి ఒక్క ఉదుటున లేచి తలుపు తీశాడు. ఎదురుగా ఉన్న నర్స్ మొహంలో ఏదో ఆందోళన. మనసు ఏదో అపశకున్నాన్ని సూచించింది.

''వ్వాట్ సిస్టర్ ఏమయింది?'' ఆదుర్దాను కప్పిపుచ్చుకుంటూనే అడిగాడు.

''సర్. ఆ కోటయ్య భార్య...'' నర్స్ అర్ధోక్తిలోనే ఆగింది.

ఇంతలో ఏడ్చుకుంటూ వస్తోన్న కోటయ్య కనిపించాడు. వెంటనే తలుపేసి లుంగీ మీదనే వీరమ్మ బెడ్ దగ్గరికి వెళ్లాడు సందీప్. హార్ట్‌బీట్, పల్స్ చూశాడు. నో రెస్పాన్స్.. అప్పటికే వీరమ్మ చనిపోయి చాలాసేపయింది.

గుండె కంగారుగా కొట్టుకున్నా జరగబోయే పరిణామాలను అంచనా వేశాడు సందీప్. తన కెరీర్ గుర్తొచ్చింది. చాలా షార్ట్‌గా ఆలోచించి కాంపౌండర్‌ను పంపి విలేఖరులందరినీ పిలిపించాడు. తన రూమ్‌లో ప్రెస్‌మీట్ పెట్టాడు.

'పల్లెటూరివాళ్లు మందులు వాడడంలో చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. డాక్టర్ చెప్పిన డోస్‌లు కాని, టైమ్ కానీ పాటించడం లేదు. ఫలితంగా వాళ్లలో ఇన్‌ఫెక్షన్ రేట్ పెరిగిపోతోంది. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ తర్వాత మందుల్ని సరైన సమయంలో వాడక వీరమ్మ అనే పల్లెటూరి స్త్రీ ఈరోజు మరణించింది. ఎంతో కష్టపడ్డా ఆమె ప్రాణాల్ని కాపాడలేకపోయాము. డిసీజ్ టూ బ్యాడ్. వి ఆర్ వెరీ సారీ. ఎంతో బీదవాడైన కోటయ్యకు ఊరటగా ఉండాలని మా స్టాఫంతా కలిసి ఓ రెండు వేలు సహాయం చేస్తున్నాము. అందరికీ మా సూచన ఒక్కటే. డాక్టర్లు ఇచ్చిన మందుల్ని నిర్లక్ష్యం లేకుండా సకాలంలో వాడాలి. పల్లెటూర్లలోని చదువుకున్నవారు నిరక్షరాస్యులను ఎవేర్ చేయడంలో ముందుండాలి. ఇలాంటి సంఘటనలు ముందు ముందు జరగరాదనే కోరుకుంటున్నాము. చేతులారా తమ మరణాన్ని తామే కొనితెచ్చుకోకూడదు.

డాక్టర్ గారికి అభినందనలు తెలిపి వెళ్లారు విలేఖరులంతా. రెండు వేలను రొంటిన దోపుకుని భార్యాశవంతో పల్లెకెళ్లిపోయాడు కోటయ్య. సందీప్ ప్రకటనను పత్రికలన్నీ ఎంతో గొప్పగా రాశాయి. మానవత్వమున్న మనిషని పొగిడాయి.


పరిస్థితి సద్దుమణిగింది 'లౌక్యం' తో తప్పించుకోవడంతో కెరీర్‌కు ఢోకా లేదన్న సంతోషం సందీప్ మొహంలో ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. పాపం..హాస్పిటల్ వెనకాల చెత్తకుప్పలోని వీరమ్మ పేగుముక్కే దీనంగా ఉంది. చెడిపోయిన భాగాన్ని కాకుండా తన నెందుకు బయటికి విసిరేశారని...!

★



ఆధునిక దంత వైద్యం




ప్రొ॥ డా॥ పి.వి.పార్థసారథి డా॥ కె.ఎం.సుమలత
కాస్మటిక్ డెంటల్ స్పెషలిస్ట్స్



ఈ వంకర పళ్ళతో ఎంత బాధపడ్డానో నాకే తెలుసు. నోరు తెరచి నవ్వలేక, నలుగురిలో కలవలేక, వెక్కిరింతలతో ఎంతగానో మథనపడ్డా.



డాక్టరు గారి గురించి తెలుసుకొని చికిత్స చేయించుకొన్నా. కేవలం రెండు సిట్టింగుల్లో నా పళ్ళను అందంగా సరిచేశారు. ఇప్పుడెంతో అందంగా కనపడుతున్నా!

పార్థ దంత వైద్యశాల & రీసర్చి సెంటర్
ఆర్టీసి బస్టాండ్ దగ్గర, పెద్దకాపు లే ఔట్, తిరుపతి.
ఫోన్:0877-2250555, 2250105

మొదటి అంతస్తు, స్కిల్ స్పెక్ట్రమ్ కాంప్లెక్స్
టిటిడి కళ్యాణ మండపం ప్రక్కన
లిబర్టీ సెంటర్, హిమాయత్‌నగర్
హైదరాబాద్
ఫోన్:55991010, సెల్:9346442644
★ మరిన్ని వివరాలు/మీ సందేహాలకు www.partha.org చూడండి ★